రికార్డులను నమోదు చేయకుంటే

చర్యలు తప్పవు

కులకచర్ల కేవీఎం పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో అబీబ్‌హైమద్

కులకచర్ల, ఫిబ్రవరి 20 : విద్యార్థులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో నమోదు చేయాలని కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ సూచించారు. మండల కేంద్రంలోని కేవీఎం పాఠశాలలో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేయాలని అన్నారు. రికార్డులు లేకుండా నామమాత్రంగా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి విద్యార్థి పూర్తి వివరాలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించిన అంతర్గత మార్కులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుట్టపహాడ్ ప్రధానోపాధ్యాయులు, కేవీఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో

గెలిపించుకుందాం

నాగారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూరు, ఫిబ్రవరి 20 : త్వరలో జరుగబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు గడ్డం రంజిత్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం ధారూరు మండల పరిధిలోని కుమ్మరిపల్లి, మైలారం, ముందలితండా, వెనకతండాలలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అలాగే నాగారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడారు. కార్యక్రమంలో బాబ్యానాయక్, దేవేందర్, శ్రీనివాస్, వెంకటయ్య, రాజు, రాజుగుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బంజారాల ఆధ్యాత్మిక వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న బంజారా సమాజ్ ధర్మ గురు, పౌరాగడ్ పీఠాధిపతి బాబుసింగ్ మహరాజ్

పెద్దేముల్, ఫిబ్రవరి 20: యాడీబాపుగడ్ రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుందని బంజారా సమాజ్ ధర్మగురు, పౌరాగడ్ పీఠాధిపతి బాబుసింగ్ మహరాజ్, జాగో బంజారా సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేందర్ నాయక్ మహరాజ్ అన్నారు. మంగళవారం కందనెల్లి తండా సమీపంలోని యాడీబాపుగడ్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ అవతార దినోత్సవ ఆధ్యాత్మిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారా జాతి బిడ్డలను జాగృతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చివరకు పౌరాగడ్‌లో పరమపదించారన్నారు.అనంతరం ఆయన ప్రియశిష్యుడు రాంరాం మహరాజ్ సుమారు 85 సంవత్సరాలుగా దేశంలో బంజారా జాతి బిడ్డలు నివాసం ఉంటున్న ప్రతి ప్రాంతాన్ని సందర్శించి బంజారాలను ఏకం చేసి ధర్మ సందేశాలను వినిపిస్తూ బంజారా జాతికోసం పాటుపడ్డారన్నారు.సుమారు 25 సంవత్సరాల క్రితం రాంరాం మహరాజ్ యాడీబాపుగడ్‌ను సందర్శించారు.ఆ మహ ధర్మ గురువు సంద ర్శించిన ప్రాంతం యాడీబాపు గడ్ రాబోయే రోజుల్లో సేవాలాల్ మహరాజ్, జగదాంబ, ఎల్లమ్మ, మేరా మా అమ్మవార్ల ఆశీస్సులతో తప్పకుండా ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెంది భక్తులకు,బంజారా జాతి బిడ్డలకు ఆధ్యాత్మిక చింతనను కలుగజేస్తుందని,రాబోయే రోజుల్లో ఇక్కడ పుణ్యక్షేత్రం, పెద్ద దేవాలయం నిర్మాణం చేపట్టి తీరుతామని ధర్మకర్తలు సురేందర్ నాయక్,శాంతి దేవి బాయి అన్నారు.అంతకు ముందు భోగ్ భండార్ కార్యక్రమాన్ని నిర్వహించి సేవాలాల్ మహరాజ్,మేరా మా అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి,ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు చెల్లించుకొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధౌర్యానాయక్,గోమాత సేవకులు భన్యామహరాజ్,యాడిబాపుగడ్ ఆధ్యాత్మిక కేంద్రం ఆలయ ధర్మకర్తలు సురేందర్ నాయక్‌మహరాజ్,శాంతిదేవి బాయి,కమలాబాయి,గ్రామస్తులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్‌లైట్లు అందజేత..

హైమాస్ట్ లైట్లను బహుకరిస్తున్న బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్

కులకచర్ల, ఫిబ్రవరి 20 : మండల పరిధిలోని రాంపూర్ వాలీబాల్ కోర్టులో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు లైట్లను బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బూనేటి మారుతి కిరణ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు మహిపాల్, గ్రామ యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన

దాదాపూర్‌లో విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలిస్తున్న తనిఖీ బృందం

దోమ, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని దాదాపూర్, గుండాల, దిర్సంపల్లి బడెంపల్లి పాఠశాలల్లో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్యానాయక్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయ బృందంతో కలిసి పదో తరగతి విద్యార్థుల అంతర్గత (ఇంటర్నల్)మార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దాదాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా జర్నప్ప

పదవీ బాధ్యతలు

పెద్దేముల్, ఫిబ్రవరి 20 : మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా జర్నప్ప మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన లక్ష్మప్ప లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరిగిన పంచాయతీరాజ్ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం నుంచి పెద్దేముల్ మండలానికి నూతన ఎంపీడీవోగా జి.హరీష్ కుమార్ ఈ నెల 13న పదవీ బాధ్యతలు స్వీకరించారు. వారం రోజులపాటు విధులు నిర్వహించిన ఆయన మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీరాజ్ కార్యాలయంలో విధులు నిర్వహించడానికి వెళ్లారు. దీంతో ఎంపీడీఓ అధికారి స్థానం ఖాళీ కావడంతో ఆయన స్థానంలో పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ హోదాలో ఉండి తాండూరు ఎంపీడీఓ కార్యాలయంలో డిప్యూటేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జర్నప్పను మండలానికి ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు జర్నప్ప మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

సీసీ రోడ్లు మంజూరు చేయాలని వినతి

ఆమనగల్లు, ఫిబ్రవరి 20 : మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సీసీ రోడ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు మెకానిక్ బాబా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం వినతిపత్రం అందజేశాడు. 8,9,12వ వార్డులకు సీసీ రోడ్లు మంజూరు చేయాలన్నారు. ఆయన వెంట సురేశ్ నాయక్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 20 : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సిటిజన్ ఫంక్షన్‌హాలులో 1988వ బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పురోషోత్తం, ఇంతాయాజ్, వెంకటేశ్, జగదీశ్, విఠోబా, రాజు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా తిరుమలకు..

తిరుమలకు పాదయాత్ర చేస్తున్న భక్తులను సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్తులు

కులకచర్ల, ఫిబ్రవరి 20: కులకచర్ల నుంచి తిరుమలకు పాదయాత్రగా కామునిపల్లి, కులకచర్ల గ్రామానికి చెందిన పలువురు భక్తులు మంగళవారం బయలు దేరగా కులకచర్ల పెద్ద గేటు దగ్గర పలువురు నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, నాయకులు కాంగారి ఆంజనేయులు, సురేశ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

షాబాద్, ఫిబ్రవరి 20: ఆనారోగ్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతిచెందాడు. షాబాద్ మండలంలోని మన్‌మర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండురంగారావు(రాజాపంతులు)(60)గత కొద్ది రోజులుగా ఆనారోగ్యానికి గురై నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఎన్నో ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

పెద్దేముల్, ఫిబ్రవరి 20 : మూడు నెలల క్రితం ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు వెతికి పట్టి ఆ వ్యక్తికి అప్పగించిన ఘటన మంగళ వారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. ఎస్ఐ కె.గిరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జయరాంతండా గ్రామానికి చెందిన పవార్ గోపాల్ మూడు నెలల క్రితం ప్రయాణంలో భాగంగా తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అతడు ఫిర్యాదు చేశాడు. అందుకు స్పందించిన ఎస్ఐ కె.గిరి వెంటనే సీఈఐఆర్ అప్లికే షన్ ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేసి మంగళవారం బాధితుడు పవార్ గోపాల్‌కు సెల్‌ఫోన్‌ను అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ ఎవరైనా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకుంటే సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా అతి సులభంగా ట్రేస్ చేయవ చ్చన్నారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ రమేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ **I, LAXMA REDDY YENKANNAGARI, S/o.** Late Ramchandra Reddy Yenkannagari, R/o. 2-89, Mubarakpur, Nawabpet (M) Vikarabad (Dist.)-501 203, T.S. In School Records My Name was mentioned as LAXMA REDDY Y. Changed My Name as "SAMA LAXMA REDDY" for all future Documents purpose, vide Affidavit Dated 31-01-2024. **NT-311579**

★ **I, YENKAYOLLA SUVAN REDDY, S/o.** Yenkayolla Hanmanth Reddy, R/o. 3-8, Mubarakpur, Nawabpet (M) Vikarabad (Dist.)-501 203, T.S. In School Records My Name was mentioned as SUVAN REDDY Y. Changed My Name as "SAMA SUVAN REDDY" for all future Documents purpose, vide Affidavit Dated 31-01-2024. **NT-311579**

★ **I, SAMA RAJENDER REDDY, S/o.** Sama Buchi Reddy, R/o. 2-62, Mubarakpur, Nawabpet (M) Vikarabad (Dist.)-501 203, T.S. In School Records My Name was mentioned as RAJENDER REDDY Y. Changed My Name as "SAMA RAJENDER REDDY" for all future Documents purpose, vide Affidavit Dated 31-01-2024. **NT-311579**

★ **I, JEMMALLA VENKATAIH, S/o. Late** Jemmalla Ramulu, R/o. 3-28, Mubarakpur, Nawabpet (M) Vikarabad (Dist.)-501 203, T.S. In School Records My Name was mentioned as VENKATAIH B. Changed My Name as "JEMMALLA VENKAIAH" for all future Documents purpose, vide Affidavit Dated 31-01-2024. **NT-311579**

★ **I, YENKAIAH MOHAN REDDY, S/o.** Yenkaiah Hanmanth Reddy, R/o. 3-8, Mubarakpur, Nawabpet (M) Vikarabad (Dist.)-501 203, T.S. In School Records My Name was mentioned as MOHAN REDDY Y. Changed My Name as "SAMA MOHAN REDDY" for all future Documents purpose, vide Affidavit Dated 31-01-2024. **NT-311579**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA : AT HYDERABAD
C.R.P.No. 2231 OF 2023
IN
O.S.No. OF 2023
BETWEEN:
Bade Venkateswar Rao & others ...Petitioners
A N D
Amargani Bakkaiah & others ...Respondents
NOTICE
Sirs/Madams,
Please take notice that my clients Smt. D.Anuradha and others have filed CRP.Nos. 3406 & 3530 of 2023 on the file of Hon'ble High Court for the State of Telangana at Hyderabad, aggrieved by the Order Dated 05-09-2023 in I.A.Nos. 407 & 409 of 2022 in O.S.No. 184 of 2006 passed by the Senior Civil Judge, Ranga Reddy District at Chevella and the Hon'ble High Court, after hearing the arguments, on 02-12-2023, was pleased to issued notice before Admission and further permitted my clients to serve personal notice on you and accordingly my client have taken out personal notice, however, the same has been got returned by all of you. In fact, earlier in the said application, on the very same address, without house number, the notices have been served upon all of you, despite which, all of you were failed to appear, resulting all of you were set-exparte. Therefore, the present notice has been issued, calling upon all of you to appear before the Hon'ble High Court on 01-03-2024 either in person or through advocate to defend the CRP.Nos. 3406 & 3530 of 2023, otherwise, the cases will be decided in your absence, in accordance with law. Hence this notice.
Sd/- **C.KUMAR, P.GANESH,** Advocates
Counsel for the Petitioners
Flat 201, East West Residency,
H.No. 16-2-738/4/6/1A, Asmanghad,
New Malakpet, Hyderabad-500 036,
Mobile Nos. 9886719212, 9182790239,
Email: chithralakumarlaw@gmail.com

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, CHEVELLA, R.R. DIST, AT: CHEVELLA.
I.A. NO. 2502 OF 2022
IN
O.S. NO. 51 OF 2018
Between:
Mokila Mallesha, ...Petitioner/ Plaintiff
Vs.
Mokila Narsimha and others, ...Respondents/ Defendants
NOTICE / SUMMONS
To,
1. Mokila Shankar, S/o late Mallaiah, aged about 34 years, Occ: Agriculture, R/o Yelkaguda, H/o Peddamangalaram village, Moinabad Mandal, Ranga Reddy District (R6).
2. Smt Parvathamma, W/o late Pochaiah, aged about 70 years, Occ: Agriculture, R/o Yelkaguda, H/o Peddamangalaram village, Moinabad Mandal, Ranga Reddy District (R8).
Sir, Please take notice/Summon that the above named plaintiff has filed the above suit for perpetual Injunction in respect of agriculture land an extent of Ac. 1-14 guntas (comprising of Sy.No. 580/AA adm. Ac. 0-18 guntas, Sy.No. 580/AA adm. Ac. 0-18 guntas adnd Sy.No. 580/AA adm. Ac. 0-18 guntas) shown as schedule-A property. I submit that I have also shown Sy.No. 580/AA adm. Ac. 0-30 guntas and Sy.No. 581/AA adm. Ac. 0-37 guntas total adm. 1-27 guntas as schedule-B property situated at Peddamangalaram village, Moinabad Mandal, Ranga Reddy Dist. In the above case during the pendency of case suit dismissed for default and the petitioner under oreder 9 rule 9 of CPC IN I.A. NO. 2502 OF 2022 for restoration of suit. As per the direction of the Hon'ble court the plaintiff publishing the notice in I.A. No. 2502 of 2022 in O.S. No.51 of 2018 and it is posted on 26-2-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the Hon'ble Junior Civil Judge Court, Chevella at 10-30 a.m. on 26-2-2024, otherwise the matter will be decided in exparte.
(BY ORDER OF THE COURT)
Sri B. GURUVA REDDY, Advocate
Ph: 9440492354
(COUNSEL FOR THE PLAINTIFF)

దళితుల జీవన విధానంలో మార్పురావాలి

సమావేశంలో మాట్లాడుతున్న బహుజన నాయకుడు భీమ్‌రావు మహారాజ్

కులకచర్ల, ఫిబ్రవరి 20 : దళితుల జీవన విధానంలో మార్పురావాలని బహుజన నాయకుడు భీమ్‌రావ్ మహరాజ్ అన్నారు. తన 28వేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా కులకచర్ల ఎస్సీ కాలనీలో దళిత కుటుంబసభ్యులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో ముందుండేందుకు కృషి చేయాలని తెలిపారు. సమాజంలో దళితులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. దీనికి గాను యువత బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చెడును విడిచి మంచి మార్గంలో నడుచుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు తుప్పలి వెంకటేశం, కర్రె రాములు, దండు వెంకటయ్య, కామునిపల్లి వెంకటయ్య, నాగని ఎల్లయ్య, నాగని వెంకట్‌రాములు, జట్టిగాళ్ల వెంకటయ్య, నాగని బిచ్చయ్య, దొమ్మ బాలు, శివని ఎల్లయ్య, దండు వెంకట్, జానీ, యాదగిరి, రవికుమార్, ఆంజనేయులు, మురళీ, దళిత సంఘాల మహిళలు, పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి అరెస్ట్

నందిగామ, ఫిబ్రవరి20: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నాగరకుంట నవీన్‌రెడ్డిని మంగళవారం నందిగామ మండలంలోని మొదళ్లగూడలోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారో, ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పకుండా పోలీసులు వచ్చి తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. 2017లో మామిడిపల్లి లోని ఓ భూమి కేసులో నవీన్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.. నవీన్‌రెడ్డిని ముందుగా శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి అక్కడి నుండి షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి షాద్‌నగర్ న్యాయస్థానంలో హాజరు పర్చేందుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

గోవిందాయిపల్లి తండాలో ఐదు ఇండ్లలో చోరీ

గోవిందాయిపల్లి తండావాసులతో వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ వరప్రసాద్

కడ్తాల్, ఫిబ్రవరి 20: తాళాలు వేసి ఉన్న ఐదు ఇండ్లలో దొంగతనం జరిగిన సంఘటన సోమవారం రాత్రి కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చోరికి సంబంధించి సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండాకు చెందిన కేతావత్ బిక్కు, సభావట్ రమేశ్, సభావట్ లాలు, కిషన్, నేనావత్ దేవేందర్ ఇటీవలే బతుకు దెరువు కోసం కూలీ పనులు చేయడానికి హైదరాబాద్ నగరానికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు సోమవారం రాత్రి తాళాలు వేసి ఉన్న ఐదు ఇండ్లలో చోరికి పాల్పడ్డారు. ఇండ్లలోని బీరువాలను విరగొట్టి బంగారం, వెండి, కొంత నగదును ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఇంటి తాళాలు విరిగిపోయి ఉండటాన్ని గమనించిన తండావాసులు బాధితులకు, పోలీసులు సమాచారమందించారు. తన ఇంట్లో 3 తులాల బంగారు పుస్తెల తాడు, 40 తులాల వెండి అపహరణకు గురైనట్లు రమేశ్ పోలీసులకు తెలిపాడు. అదే విధంగా లాలు, కిషన్, బిక్కు, దేవేందర్ ఇండ్లలో దొంగలు చోరికి పాల్పడ్డి కొంత నగదును తీసుకెళ్లినట్లు బాధితులు పోలీసులతో పేర్కొన్నారు. సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్ గోవిందాయిపల్లి తండాకు చేరుకోని చోరికి గురైన ఇండ్లను పరిశీలించి.... బాధితులను, తండావాసులను అడిగి వివరాలు సేకరించారు. సీఐ వెంటనే ఫింగర్ ప్రింట్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

వికారాబాద్, ఫిబ్రవరి 20 : గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం పకారం... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లికి చెందిన దాసు (35) వికారాబాద్ మహవీర్ దవాఖానలో వంట మనిషిగా పని చేస్తున్నాడు. బైక్ పై ఇంటికి వస్తుండగా మద్గుల్ చిట్టంపల్లి బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దాసు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

నాణ్యత ప్రమాణాలపై

దృష్టి పెట్టాలి

మంచాల, ఫిబ్రవరి 20 : రోడ్డు నాణ్యతపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి అన్నారు. మంచాల గ్రామంలో ఎస్సీ కాలనీల్లో సీసీరోడ్ల ఏర్పాటు కోసం ఉపాధిహామీ పథకం నుంచి మంజూరైన నిధులతో మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం కోసం అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈ సాయినాథ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక



ధారూరు, ఫిబ్రవరి 20 : ఈ నెల 24న నిర్వహించే రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు కుక్కింద జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి జి.బస్వంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు కమల్‌రెడ్డితో కలిసి అభినందించారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం

కులకచర్ల, ఫిబ్రవరి 20: కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కనకం మొగులయ్యను మంగళవారం పలువురు సన్మానించారు. సన్మానించిన వారిలో కులకచర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరాం, మాజీ సర్పంచ్ నర్సింహులు, కామునిపల్లి జనార్ధన్‌రెడ్డి, డైరెక్టర్ కొండయ్య, భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆంజనేయులు, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, వెంకటయ్య, లొడ్డ నర్సిం హులు, బీఆర్ఎస్ కులకచర్ల గ్రామ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, నాగని బిచ్చన్న ఉన్నారు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహింపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962